నవభూమి
www.navabhoomi.in
6 విజయవాడ
శనివారం
31,మే,2025

# ధాన్యానికి కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం

**సామర్లకోట-నవభూమి :**మే నెలలో ధాన్యానికి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) పెరిగింది. క్వింటా లుకు రూ.69 పెరిగింది. గతేడాది గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ.2,320గా కేంద్రం ప్రకటించగా ఈ ఏడాది మరో రూ.69 పెంచడంతో రూ.2,369కి చేరింది. సాధారణ రకం ధాన్యం రూ. 2,183 ఉండగా ఈ ఏడాది రూ.69 ప్రక టించడంతో రూ.2,252కి చేరింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఆదే శాలతో సీఏపీసీ ప్రత్యేక సమావేశం నిర్వహించి బుధవారం సాయంత్రం కనీస మద్దతు ధరలను ప్రకటించింది. తాజా మద్దతు ధరతో రానున్న 2025 - 26 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేయాల్సిఉంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 5.54 లక్షల ఎకరాల పరిధి లో 14.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల ప్రభావం లేకపోతే ఎకరాకు వరికి 4.5 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం వరికి మద్దతు ధర క్వింటాలుకు రూ.69 పెంచడంతో ఉమ్మడి జిల్లాలో రైతుల కు రూ.180కోట్ల మేర లబ్ది చేకూరనుంది.సాగు ఖర్చులతో పోలిస్తే...వరి మొక్కజొన్న తదితర 16 పంటలకు సంబంధించి మద్దతు ధరలను పెంచుతూ వ్యవసాయ, వ్యయ ధరల కమిషన్ (సీఏ పీసీ) కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేసింది. పెసలు కనీస మద్దతు ధరను 10.4 శాతం మేర పెంచి రూ.8,768గా నిర్ణయించింది. గతే డాది పెసలు క్వింటాలుకు రూ.8,682గా ఉంది. పెసలపై 8 శాతం పెంచగా, వరికి కేవలం 6 శాతం మాత్రమే పెంచింది.



## గ్రామాల అభివృద్ధిలో దాతల సహకారం ఎంతో అభినందనీయం

### కన్న తల్లిని, సొంత ఊరును అభిమానించే వారు ఎల్లప్పుడూ ఉన్నత స్థానంలో ఉంటారు": దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి





**దెందులూరు మే 30 నవభూమి :**పెదపాడు మండలం వట్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో స్వర్గీయ ధూళిపాల ఆదినారాయణ చౌదరి జ్ఞాపకార్థం వారి సతీమణి ధూళిపాల రాధాకుమారి ఆర్థిక సహకారంతో నూతనంగా నిర్మించిన అసెంబ్లీ హాల్ ప్రాంగణాన్ని శుక్రవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గహ ప్రారంభించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఇదే గ్రామంలో పుట్టి , ఇక్కడే విద్యను అభ్యసించి నేడు ఉన్నత స్థానాలను అధిరోహించిన ధూళిపాళ పాఠశాలలు భాను ప్రకాష్ వారి సన్నిహితులుతో కలిసి నార్త్ అమెరికా తెలుగుసంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా వారి తండ్రిగారైన ధూళిపాళ్ల ఆదినారాయణ చౌదరి జ్ఞాపకార్థం వారి తల్లి గారి ఆర్థిక సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసెంబ్లీ హాల్ ప్రాంగణాన్ని కూడా నూతనంగా నిర్మించి , ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలనే వారి ఆకాంక్షను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని, గ్రామాభివృద్ధిలో వారి సేవలు కొనసాగాలని కోరుతున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు..ఈ కార్యక్రమంలో దెందులూరు ఏఎంసీ చైర్మన్ గారపాటి రామ సీత, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రాంప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు మరడానీ రవి, పెదపాడు మాజీ ఎంపీపీ మోరు శ్రావణి ,క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్ సహా పలువురు కూటమి నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

## గోపన్నపాలెంలో నేడు వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన



**దెందులూరు మే 30 నవభూమి** త్రాగునీటికి ఇబ్బంది లేకుండా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ చర్యలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలో ను, కొత్తపల్లిలోనూ వాటర్ ట్యాంక్ శనివారం జరగబోవు నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమము స్థలము ను పరిశీలించిన దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు , గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు, టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము, తెలుగు యువత నేత బొర్రా చందు, మాజీ ఎంపీటీసీ కోలంటి దుర్గాభవాని ప్రసాద్, బజారు గణేషు, తోట రామకృష్ణ కొండేటి హనుమంతు, పలుగు టిడిపి నేతలు ఉన్నారు.

## గాలాయగూడెంలో వాటర్ ట్యాంక్ శంకుస్థాపన, స్థల పరిశీలన

**దెందులూరు మే 30 నవభూమి:**దెందులూరు మండలం గాలాయ గూడెం గ్రామంలో వాటర్ ట్యాంక్ రేపు జరగబోవు నూతన శంకుస్థాపన కార్యక్రమము స్థలము ను పరిశీలించిన దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, పూజారి రాజశేఖర్ దోరేపల్లి రమేష్, పూజారి వెంకటరత్నం నాయుడు, వెన్నమనేని రాజా, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దా దయానంద రజు , నాయి బ్రాహ్మణ సాధికారక సమితి నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ,టిడిపి నేతలతో కలిసి శనివారం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గాలాయగూడెంలో వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేయనున్న స్థలాన్ని పలువు టిడిపి నేతలు పరిశీలించారు.



# నేడు చల్ల చింతలపూడి, గాలాయగూడెం, గోపన్నపాలెం , సోమవరపు పాడు గ్రామాల్లో వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన

◆ నూతన వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన చేయనున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు మే 30 నవభూమి :**గ్రామాల్లో ప్రజలందరికీ సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం వాటర్ ట్యాంకులను నిర్మిస్తుందని దీనిలో భాగంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ యుద్ధ ప్రాతిపాతిపాదికన వాటర్ ట్యాంకులను మంజూరు చేయించారని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరు నాని బాబు, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ అన్నారు.

శుక్రవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి కొత్త కమ్మవారిగూడెం గ్రామాల్లో నూతన వాటర్ ట్యాంకులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శనివారం ఉదయం శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో స్థలాలను మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు గ్రామ టిడిపి అధ్యక్షులు వేమన రాము గౌడ్ తూంపాటి ఆంజనేయులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసులూరి ప్రసాద్, తాగునీటి సరఫరా విభాగం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చింతమనేని వర్మతో కలిసి పలువురు నాయకులు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ శంకుస్థాపన చేయనున్న స్థలాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మాట్లాడుతూ చల్ల చింతలపూడిలో ఒక వాటర్ ట్యాంకు ,కొత్త కమ్మవారిగూడెంలో ఒకటి, గాలాయగూడెంలో ఒకటి, గోపన్నపాలెం గ్రామంలో ఒకటి, కొత్తపల్లిలో ఒకటి ,సోమవరపు పాడులో ఒకటి, సోమవరపుపాడు ఆర్టీసీ కాలనీలో ఒకటి ,చొప్పున వాటర్ ట్యాంకులను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ శనివారం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. వారి వెంట పార్టీ సీనియర్ నాయకులు పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాస్, పావులూరు దశరథ రామయ్య, మోదుగుముడి రాంబాబు, పూజారి శ్రీనివాసరావు, గోపన్న పాలెం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు, మారగాని సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, మాగంటి గిరిబాబు, మాగంటి నాని, బొడ్డేటి మోహన్ బాబు, గారపాటి కొండయ్య చౌదరి, తో పాటు పలువు నాయకులు ఉన్నారు.

# ఫ్రైడే ర్యాలీ నిర్వహించిన వైద్య బృందం






**దెందులూరు మే 30 నవభూమి:**దోమల వృద్ధిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు ఫ్రైడే డ్రైడే ఆచరించాలని అప్పుడే దోమల ద్వారా వచ్చే అంటువ్యాధులను కొంతవరకు అరికట్టు కోవచ్చు అని జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ సూచించారు స్థానిక ఏలూరు రూరల్ మండలం చాటపర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్కాపురం గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ ప్రజలతో మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల వలన స్వరాలు మరియు ఇతర అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అపరిశుభ్ర పరిసరాల వలన దోమలు ఎక్కువగా వృద్ధి చెంది తద్వారా ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ,మలేరియా,చికెన్ గునియా మొదలగు వ్యాధులు సంభవించే అవకాశం ఉందని దోమకాటు కంటికి కనిపించదని కానీ దాని ద్వారా ముప్పు చాలా ఉందని కాబట్టి ప్రజలు దోమల నిర్మూలనలో భాగస్వామి కావాలని అప్పుడే దోమల ద్వారా వచ్చే వ్యాధులు అరికట్టుకోవచ్చని సూచించారు, నీల తొట్లు వారానికి ఒకసారి శుభ్రపరచుకొని మూతలు పెట్టుకోవాలని నీటి నిల్వ ప్రాంతాలలో వాడేసి ఇంజన్ ఆయిల్ చలాలని సాయంత్రం సమయంలో కిటికీలు వేసుకోవాలని దోమతెరలు వాడాలని వేపాకు పొగ వేసుకోవాలని సూచించారు,ప్రజలు మురికి కాలువలో చెత్త వేయరాదని మనకి ఎక్కువగా హాని చేసే దోమలు మంచినీటి నిల్వ ప్రాంతాలు పెరుగుతాయి కాబట్టి వారానికి ఒకసారి కడిగి ఆరబెట్టి మూతలు పెట్టుకోవాలని సూచించారు అనంతరం ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత అవగాహన కల్పించి డెంగు మలేరియా కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు ఆరోగ్య విస్తరణాధికారి రామాంజనేయులు హెల్త్ సూపర్వైజర్ కిరణ్ కుమార్ హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు,జోషి, ఆరోగ్య కార్యకర్త అభిలాష %మీనా% పావని ఆశా కార్యకర్తలు గీత కుమారి, కృష్ణవేణి,వెంకటలక్ష్మి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణకు మరో నేషనల్ అవార్డ్

◆ ప్రతిష్టాత్మకమైన ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డు ◆ ఉత్తమ చిత్రాలుగా అఖండ, భగవంత్ కేసరి సినిమాలు ఎంపిక

◆ నందమూరి బాలకృష్ణకు అవార్డ్ ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ◆ గౌస్ మోద్దిన్ ఆధ్వర్యంలో సంబరాలు




**అనంత పురం మే 30 నవభూమి :**ప్రతిష్టాత్మకమైన ఎన్టీఆర్ జాతీయ అవార్డు సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు వర్ణించడంపై అనంతపురం నగరంలో నందమూరి అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ నేషనల్ అవార్డును సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ప్రకటించింది. ఈ అవార్డు ప్రకటించడంపై అనంతపురం నగరంలో బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు జిరయతి గౌస్ మోద్దీన్ ఆధ్వర్యంలో తన కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు. జార్జియాలో అఖండ2 షూటింగ్‌లో ఉన్న నందమూరి బాలకృష్ణకు గౌస్ మోద్దిన్ ఫోన్ చేసి అభినందనలు తెలియజేశారు. సంబరాలలో పాల్గొన్న నందమూరి బాలకృష్ణ అభిమానులను హీరో బాలకృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా గౌస్ మోద్దిన్ మాట్లాడుతూ సినీ చరిత్రలో ఇలాంటి అవార్డులు సాధించడం ఒక్క నందమూరి బాలకృష్ణకే సాధ్యమన్నారు. ఎన్టీఆర్ నేషనల్ అవార్డుతో పాటు నందమూరి బాలకృష్ణ నటించి, బ్లాక్ బాస్టర్ గా నిలిచిన అఖండ, భగవంత్ కేసరి చిత్రాలు ఉత్తమ చిత్రాలుగా ఎంపికపై కూడా ఆనందం వ్యక్తం చేశారు. నందమూరి బాలకృష్ణ విభిన్న పాత్రల్లో అభిమానులను మెప్పించటమే కాకుండా, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎంతోమందికి సాయం చేస్తున్నారన్నారు. రాజకీయం, సినిమా, సామాజిక కార్యక్రమాలలో తనదైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి నందమూరి బాలకృష్ణ అని కొనియాడారు. సామాజికఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పూర్తి చేసుకున్న అద్భుతమైన ఘడియలు ఒక వైపు, ఎన్టీఆర్ నటప్రస్థానం 75 సంవత్సరాల అమృతోత్సవాలు జరుగుతున్న శుభ ఘడియలు మరోవైపు, నటుడిగా బాలకృష్ణ 50 ఏళ్ల స్వర్ణోత్సవం పూర్తి చేసుకున్న శుభ సందర్భం ఇంకొక వైపు, అలాగే కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పద్మ భూషణ్తో సత్కరించిన ఇలాంటి తరుణంలో ఎన్టీఆర్ జాతీయ అవార్డును ప్రకటించడం శుభ పరిణామం అని గౌస్ మోద్దిన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం నగర అధ్యక్షుడు చిరంజీవి, జాఫర్, రామకృష్ణ, డిస్ ప్రకాష్, లక్ష్మీనారాయణ, బాబు, హర్ష వర్ధన్ రెడ్డి, చోటు, మహేష్, సీనియర్, మధు స్వామి, మణికంఠ రెడ్డి, దబ్బర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యోగతో ప్రజల సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

డియంహెచ్ఓ డాక్టర్. ఈ.బి.దేవి



**అనంతపురం, మే 30 నవభూమి :**అనంతపురం నగరము లోని హౌసింగ్ బోర్డు లోని అభయాంజనేయ దేవాలయం ప్రాంగణం లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి యం హెచ్ ఓ .డా .ఈబి దేవి ,హౌసింగ్ పిడి శైలజా ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, డా లాల్యా నాయక్ ,యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ ,వైద్య మరియు హౌసింగ్ శాఖల అధికారులు, పతాంజలి సంస్థ రవి కుమార్ , వారి సిబ్బంది, వివేకానంద సమస్థ రాజశేఖర్ రెడ్డి , బ్రాహ్మకుమారీ శారద ,హౌసింగ్ బోర్డు ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతూ నగర ప్రజలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశం తో కేంద్ర మరుయు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఉదయం గంట సేపు మన శరీరాన్ని యోగ వైపు మరలించాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెంలో ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్



**కర్లపాలెం, మే 30 (నవభూమి) :**కర్లపాలెం గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తూ అబ్దుల్ కలాం ఫౌండేషన్ విశేష సేవా మాధ్యమంగా నిలుస్తోంది. ప్రతి శుక్రవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానంతో పాటు నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తుండటం హర్షణీయమని గ్రామ ఉప సర్పంచ్ మరియు ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.తాజాగా నిర్వహించిన సేవా కార్యక్రమంలో కర్లపాలెం పంచాయతీ పరిధిలోని 20 మంది నిరుపేద మహిళలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అహ్మద్ బాష మాట్లాడుతూ, “ప్రతి శుక్రవారం మా ఫౌండేషన్ ద్వారా బియ్యం, నిత్యావసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేస్తాం. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించడమూ మా లక్ష్యం,” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సుభాని, ప్రభాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష, షేక్ ఇబ్రహీం, బహదూర్ బాష, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల నుండి ఈ కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోంది. అబ్దుల్ కలాం ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

## మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాణి మయాంక్ కుమారి



**మాడుగుల మే 31 నవభూమి :**మాడుగుల : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం జూన్ 3న జరగనున్న నేపథ్యంలో మాడుగుల సంస్థానాధీశుల వారసురాలు రాణి మయాంక్ కుమారి శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారి జాతర మహోత్సవం జరగనున్న నేపథ్యంలో ఆలయ కమిటీ వారు మహారాణి ని సాధరంగా ఆహ్వానించారు.శుక్రవారం వచ్చిన ఆమెకు ఆలయ కమిటీ చైర్మన్ , కమిటీ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాణి అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ఆధ్వర్యం లో కమిటీ ప్రతినిధులు ఆమె ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతమనేని గ్రామంలోకి వస్తుండడంతో తుప్పలు రోడ్డు పనులు చేస్తున్న టిడిపి నేతలు



**దెందులూరు మే 30 నవభూమి :**మండలంలోని చల్ల చింతలపూడి గ్రామంలో త్రాగునీటి వాటర్ ట్యాంకర్ శంకుస్థాపనకు వస్తున్న దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు స్వాగతం పలికేందుకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలు పిచ్చి మొక్కలు తొలగింపు గుంతలు పూడిచే కార్యక్రమాన్ని చల్ల చింతలపూడి గ్రామ టిడిపి అధ్యక్షులు వేమరాము గౌడ్, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు టిడిపి నాయకులు మోదుమూడి రాంబాబు, యువనేత మోదుగుమూడి పండు పలువురు నాయకులు పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమాలను నిర్వహించారు. టిడిపి నేతలు తూంపాటి ఆంజనేయులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసులూరి ప్రసాద్ , పుసులూరి యుగంధర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నీటి కాలువలా మారిన ఆర్అండ్‌బి రోడ్డు

**మాడుగుల మే 31 నవ భూమి :**మాడుగుల : మండలంలోని వమ్మలి గ్రామంలో చెరుకు కాటా జంక్షన్ వద్ద ఆర్ అండ్ బి రోడ్డుపై వర్షపు నీరు వాడుకునే నీరు వచ్చి రోడ్డుపై చేరడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.ఎప్పుడు రద్దీగా ఉండే ఈ రోడ్డు పై వర్షం నీరు వాడుకునే నీరు వచ్చి చేరడంతో కాలువలా మారింది. రోడ్డుకు ఇరువైపులా ఇల్లు ఉండటం వలన డ్రైనేజీ కాలువ లేక ఇంట్లో వాడుకునే నీరు వచ్చి రోడ్డుపై చేరడంతో కాలువలా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున అధికారులు స్పందించి ఈ నీటి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రయాణికులు కోరారు.



## సీఎం పర్యటనకు శరవేగంతో పనులు




**ముమ్మిడివరం-నవభూమి :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు శరవేగంతో సాగుతున్నాయి. ఈ నెల 31న ముఖ్యమంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి జిల్లా యంత్రాంగమంతా అక్కడే ఉండి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మహిపాలచెరువు, పల్లంకుర్రు ఆర్‌అండ్‌బీ రోడ్డును సీహెచ్ గున్నేపల్లి నుంచి చెయ్యేరు వరకు రోడ్డుపక్కన ఉన్న చెత్త, పిచ్చిమొక్కలను తీసివేసి శుభ్రం చేస్తున్నారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్ అయ్యేందుకు సీహెచ్ గున్నేపల్లిలోని పాత ఓఎన్జీసీ సైట్‌లో ఉన్న కొబ్బరి పీచును తొలగించి హెలిప్యాడ్‌ను ఆధునికీకరిస్తున్నారు. అక్కడ బారీకేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. హెలిప్యాడ్ నుంచి ప్రజావేదికకు సీఎం కాన్వాయ్ వెళ్లేందుకు హెలిప్యాడ్‌నుంచి మెయిన్‌రోడ్డుకు రోడ్డును ఆధునికీకరిస్తున్నారు. చెయ్యేరులో నిర్వహించే ప్రజా వేదికకు సంబంధించి వేదికను సిద్ధం చేస్తున్నారు. అక్కడ రోడ్లు కూడా ఆధునికీకరిస్తున్నారు. పేదల సేవలో భాగంగా ముగ్గురు పేదలను దత్తత తీసుకునే కార్యక్రమానికి సంబంధించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. ప్రజావేదికలో గ్రామస్తులతో మాట్లాడిన తరువాత ఉపాధిహామీ పథకంలో చెయ్యేరు ఆధునికీకరిస్తున్న చెరువును పరిశీలించి అక్కడ ఉపాధిహామీ కూలీలతో సీఎం మమేకమవుతారు. అక్కడ ఎంపికన చేసిన నలుగురి పెన్షనర్లతో మాట్లాడనున్నారు. మెయిన్ రోడ్డు నుంచి చెరువు వరకు రోడ్డును ఆధునికీకరించి అక్కడ భారీకేడ్లు ఏర్పాటు చేస్తున్నారు.

## మోద కొండమ్మ అమ్మవారికి సారె సమర్పించిన భక్తులు



**మాడుగుల మే 31 నవభూమి:** మాడుగుల : మండలంలోని వీరవిల్లి అగ్ర హారం గ్రామంలో గురువారం సాయంత్రం గ్రామదేవత మోద కొండమ్మ అమ్మవారికి భక్తులు సారె సమర్పించారు. అమ్మవారి దీక్ష చేపట్టిన భక్తులు గురుస్వామి పాలకుర్తి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో భజనలు కీర్తనలతో ఊరేగించి అమ్మ వారికి సారె సమర్పించారు. ఇంట్లో తయారు చేసిన పిండి వంటకాలతో ఊరేగింపులో పాల్గొని , అమ్మవారి ఆల యానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యంగా సారె సమర్పించారు. అనంతరం ఆసారెను ప్రసాదంగా భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల దేవాదాయ శాఖ ఈఓగా గంగారావు నియామకం



**మాడుగుల మే 31 నవభూమి :** మాడుగుల : దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో మాడుగుల మండలం , గ్రామంలో వేంచేసియున్న దేవాలయాల నిర్వహణ కు కార్యనిర్వహణ అధికారి గా ఎస్.గంగరావు నీ నియమిస్తూ దేవాదాయ ధర్మదాయ శాఖ అదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ కార్య నిర్వహణ అధికారి ఎస్.సత్యనారాయణ మూర్తి శుక్రవారం మాట్లాడుతూ 22 నుంచి ఆయనకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఇక నుంచి మాడుగుల లో దేవాదాయ శాఖ పరిధిలో గల ఆలయ నిర్వహణ బాధ్యత ఈవో గంగారావు చూసుకుంటారని ఆయన తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శులు సర్పంచులకు విశాఖపట్నంలో శిక్షణ తరగతులు

### సొంతంగా నిధులు ఏ విధంగా సమకూర్చుకోవాలి అనేదానిపై శిక్షణ



**దెందులూరు మే 30 నవభూమి:** పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సర్పంచులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో శిక్షణ తరగతులను నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లాలోని భీమడోలు, గుండుగోలను గ్రామ పంచాయతీ కార్యదర్శి కెవిఎల్ తనుజా , గ్రామ సర్పంచ్ పాము సునీత ,పూళ్ల సర్పంచ్ డి సుజాత, కార్యదర్శి సునంద పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. పంచాయతీల నిర్వహణ, పంచాయతీ గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు పన్నుల వసూలు, గ్రామస్తులను సమన్వయం చేసుకుని గ్రామాల అభివృద్ధి కల్పన సంక్షేమం, గ్రామంలో సమస్యల పరిష్కారం పంచాయతీ వ్యవస్థ బలోపేతం తదితర వాటిపై శిక్షణను పంచాయతీరాజ్ శాఖ అధికారి నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక లతో ముందుకు వెళ్లాలని పారిశుద్ధ్యం త్రాగునీరు ఇంటిపన్నులు వసూళు పంచాయతీ వ్యవస్థ బలోపేతం , గ్రామస్థాయిలో ఏ విధంగా పంచాయతీకి నిధులు పెంచవచ్చు అనేదానిపై శిక్షణ తరగతులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్లు కార్యదర్శులు పాల్గొన్నారు.

## హక్కుల గురించి విస్తరిస్తున్న తహసిల్దార్

### దళితుల హక్కులను కాపాడాలి : తహసిల్దార్ వెంకటేశ్వరరావు

**పుల్లల చెరువు,మే 30 నవభూమి :** దళితుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తహసిల్దార్ కె.వెంకటేశ్వరరావు అన్నారు.పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా పుల్లల చెరువు ఎస్సి కాలనీలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వరరావు పౌరుల హక్కుల గురించి వివరించారు దళితుల హక్కులకు భంగం కలిగిస్తే ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు..దళితులపై ఎవరైనా అంటరానితనం,కుల వివక్ష వంటి ఏవైనా చర్యలకు పాల్పడుతున్న వారు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే వాటి విషయంలో తగు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పురుషోత్తం రెడ్డి వీఆర్వో వసుంధర దేవి,పోలీస్ కానిస్టేబుల్ చంద్రకళ,ఎస్సీలు పాల్గొన్నారు.



# నీ పాలనలో హంద్రీనీవాకు చేసిందేమిటి?

**◆ ఈ నాలుగేళ్లు ఏమీ చేయలేడని తెలిసే 'వైకుంఠపాళి' కథలు ◆ ఏడాదిగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేని ప్రభుత్వమిది ◆ కూటమి మోసాన్ని వివరించేందుకు జూన్ 4న 'వెన్నుపోటు దినం'**

**అనంతపురం మే 30 : నవభూమిబ్యూరో :** తాను రాయలసీమ వాసినని చంద్రబాబుకు ఇప్పుడే గుర్తుకు వచ్చిందా? అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన ఇన్నేళ్లలో రాయలసీమకు ఆయన చేసిందేంటని అన్నారు. సీమకు జీవనాడి అయిన హంద్రీనీవాను 5 టీఎంసీలకు కుదించిన చరిత్ర చంద్రబాబుదని విమర్శించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కడపలో మూడు రోజుల పాటు నిర్వహించిన మహానాడు ఆత్మస్తుతి-పరనిందకు పరిమితం అయ్యిందన్నారు. ఎవరికి వారు పొగుడుకోవడం, వ్యక్తిగతంగా వైఎస్ జగన్‌ను విమర్శించడానికే మహానాడు వేదికను వాడుకున్నారని తెలిపారు. అధికారంలో ఉన్న ఒక పార్టీగా రాష్ట్రానికి ఏం చేయాలి? ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తాం? అనే ప్రస్తావనే లేదన్నారు. అది మహానాడు కాదు మహాడ్రామాగా అభివర్ణించారు. చంద్రబాబును లోకేష్.. లోకేష్‌ను చంద్రబాబు పొగుడుకుంటూ నేతలంతా మూడ్రోజులు జగన్నామస్మరణ చేశారని చురకలంటించారు.ఎన్టీఆర్ చివరి దశలో ఏం మాట్లాడారో తెలీదా?మహానాడు సందర్భంగా ఎన్టీఆర్‌ను పెట్టి ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో విడుదల చేసిన వీడియోపై అనంత వెంకటరామిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎన్టీఆర్ చివరి దశలో చంద్రబాబును ఉద్దేశించి ఏం మాట్లాడారో ఆ వీడియోలు ప్రదర్శించి ఉంటే బాగుండేదని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలోనే గతంలో ఎన్టీ రామారావుపై చెప్పులు వేయించారని గుర్తు చేశారు. చివరకు ఎన్టీఆర్‌ను తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేశారని, ఆ తర్వాత మళ్లీ ఆయన్ను టీడీపీలోకి ఎప్పుడు చేర్చుకున్నారని ప్రశ్నించారు. ఈ రోజు ఎన్టీఆర్ భౌతికంగా లేరని, ప్రజలంతా గతాన్ని మరిచిపోయారని చంద్రబాబు భావిస్తున్నారన్నారు. మోసం చేయడానికి ఎంతకైనా దిగజారవచ్చని చంద్రబాబు మరోసారి నిరూపించుకున్నారని, చివరకు ఆర్టిఫిషియ్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని కూడా వాడుకున్నారన్నారు.హామీలు అమలు చేయలేకే 'వైకుంఠపాళి' కథలుఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేకే చంద్రబాబు వైకుంఠపాళి కథలు చెబుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు జరిగాక ఏ ప్రభుత్వానికైనా కాలపరిమితి ఐదేళ్లు ఉంటుందని గుర్తు చేశారు. అందుకు తగ్గట్టుగానే హామీలు నెరవేర్చాలన్నారు. "ప్రజలు వైకుంఠపాళిగా ఉండొద్దు.. నేను హామీలు నెరవేర్చాలంటే అధికారం నుంచి నన్ను దించొద్దు.. మళ్లీ గెలిపిస్తేనే హామీలకు గ్యారంటీ" అని చంద్రబాబు చెప్పకనే చెప్పారన్నారు. అంతేకాకుండా మహానాడు వేదికగా భవిష్యత్ నాయకుడు నేను కాదు.. నారా లోకేష్‌యేనని సందేశం ఇచ్చారని అన్నారు. కానీ, గత ఎన్నికల్లో కార్యకర్తల ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఇక లోకేష్ తనకు తాను యువరాజులా భావిస్తూ ఆరు శాసనాలు అనడం.. దాన్ని గేమ్‌ఛేంజర్ అంటూ చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రజాస్వామ్యంలో శాసనాలు ఉండవని గుర్తు చేశారు.సూపర్ సిక్స్



హామీలు అమలు చేయండిరాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వంగా ఏర్పడ్డాయని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై దృష్టిపెట్టాలని అనంత సూచించారు. ఏడాది కావస్తున్నా ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో 65 లక్షల మందికి పైగా పింఛన్లు అందిస్తుంటే ఏడాదిలోనే 3 లక్షల పింఛన్లకు కోత పెట్టారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మే నెలలో తల్లికి వందనం ఇస్తామన్నారని గుర్తు చేశారు. "మే గడిచిపోయి జూన్ వస్తోంది. ఇక జూలైలో ఇస్తారో ఆగస్టులో ఇస్తారో.. అది కూడా ఒకేసారి ఇస్తారో? విడతల వారీగా ఇస్తారో?' అని ఎద్దేవా చేశారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం కూడా అందించలేదని తెలిపారు.రాయలసీమకు నువ్వు చేసిందేంటి?40 ఏళ్ల రాజకీయ చరిత్రలో తాను రాయలసీమ వాసి అని చంద్రబాబుకు ఇప్పుడు గుర్తుకు రావడం సంతోషకరమైన విషయమని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. అధికారంలో ఉండగా రాయలసీమకు చంద్రబాబు ఏం చేశారని ప్రశ్నించారు. "ఎన్టీరామారావు సీఎం అయ్యాక గాలేరు నగరి, హంద్రీనీవాకు పునాదిరాయి మాత్రమే వేశారు. 1996లో చంద్రబాబు సీఎం అయ్యాక వరుసగా 9 ఏళ్లు పాలన చేశారు. అప్పుడు గాలేరు నగరి, హంద్రీనీవాకు ఆయన చేసిందేంటి? ఒక కిలోమీటర్ అయినా ముందుకు తీసుకెళ్లారా? రెండు సార్లు వరుసగా ముఖ్యమంత్రిగా ఉన్నావు? చివరకు 40 టీఎంసీల హంద్రీనీవాను 5 టీఎంసీలకు కుదించిన చరిత్ర చంద్రబాబుది. కొత్తగా 2014లో ఏమైనా చంద్రబాబు సీఎం అయ్యారా? అదేదో వైఎస్ జగన్ నాలుగు సార్లు సీఎం అయినట్లు, ఆయన ఏమీ చేయలేదని అంటున్నారు?" అని చురకలంటించారు. రాయలసీమకు గుండెకాయ వంటి గండికోట రిజర్వాయర్‌పై చంద్రబాబు ఏనాడూ శ్రద్ధచూపలేదన్నారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాకే 27 టీఎంసీలు తీసుకొచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. పోలవరంకు ఈ రోజు ఈ గతి పట్టడానికి చంద్రబాబే కారణమన్నారు. చరిత్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులను కుదిరించిన చరిత్ర చంద్రబాబుదని మండిపడ్డారు. హంద్రీనీవాను అనంతపురం, కర్నూలు జిల్లాకు పరిమితం చేసి గండికోట నుంచి చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు నీరందించి హంద్రీనీవా అనుసంధానం చేసేలా సంకల్పించిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పోతిరెడ్డిపాడు పనులు చేస్తుంటే కోస్తా జిల్లా నేతలతో కలిసి పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా ధర్నాలు చేయించిన చరిత్ర చంద్రబాబుదని మండిపడ్డారు. హంద్రీనీవా కోసం వైఎస్ జగన్ హయాంలో రూ.2 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారని, ఈ వాస్తవాన్ని దాచిపెడితే ఎలా? అని ప్రశ్నించారు. "టీడీపీ హయాంలో రూ.4 వేలు ఖర్చు పెట్టామని అంటున్నారు. వాస్తవానికి 2014కు ముందే పనులు జరిగాయి. అప్పట్లో సవరించిన ధరల పేరుతో కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేలా సుమారు 1200 కోట్లను చంద్రబాబు చెల్లించారు. కానీ వాటిని కూడా తన హయాంలో పనులు జరిగినట్లు చంద్రబాబు చెప్పుకుంటున్నారు. గతంలో 9 ఏళ్లు సీఎంగా ఉండి చంద్రబాబు చేసిందేమీ లేదు" అని అనంత అన్నారు.చంద్రబాబు సీఎం అయితే వెన్నుపోటు ఖాయంచంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా వెన్నుపోటు ఖాయమని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచిన విషయాన్ని గుర్తు చేశారు. 2014లో సీఎం అయ్యాక మహిళలు, రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేశారన్నారు. ఇప్పుడు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేయకుండా వెన్నుపోటు పొడుస్తున్నారని తెలిపారు. వైకుఠపాళి ఆడొద్దని చెబుతున్నారంటే వచ్చే నాలుగేళ్లలోనూ అభివృద్ధి, సంక్షేమాన్ని అందించలేమని చెప్పకనే చెబుతున్నారని అన్నారు. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో ఏకంగా రూ.2.72 లక్షల కోట్లను డీబీటీ ద్వారా పేదలకు అందించామని గుర్తు చేశారు. కానీ నేడు పేదలకు సంక్షేమం అందడం లేదన్నారు. గతంలో ఎన్నికల్లో హామీలు ఇచ్చి వైఎస్ఆర్, వైఎస్ జగన్‌లు అమలు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు చంద్రబాబును పొగిడితేనో.. మమ్మల్ని విమర్శిస్తేనో ఏమీ రాదని స్పష్టం చేశారు. హామీలు అమలు చేయకపోతే మీరే చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు.నీ రెడ్‌బుక్ చూసి భయపడంరాష్ట్రంలో నిన్ను చూశో.. నీ రెడ్‌బుక్‌ను చూశో భయపడేవాళ్లు ఎవరూ లేరని నారా లోకేష్‌కు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయకుండా నిరంకుశ ధోరణిలో వెళ్లడాన్నే తాము ప్రశ్నిస్తున్నామన్నారు. వ్యవస్థలను చేతిలో పెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇప్పటికే న్యాయస్థానాలు కూడా తప్పు పడుతుండడాన్ని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా లోకల్ బాడీ ఎన్నికలు జరిపితే ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. జూన్ 4న 'వెన్నుపోటు దినం'మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరిస్తూ.. జూన్ 4వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 'వెన్నుపోటు దినం' నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నేతలు ప్రజలను భాగస్వామ్యం చేసుకుని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అబద్ధాలకు, కరువుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

**◆ ఏడాదిలోనే టిడిపి పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది ◆ మహానాడుకు వచ్చిన వారి కార్యకర్తలు వందకు 75 శాతం వారి వారి ఎమ్మెల్యేలపై విరుచుకుపడుతున్నారు**

**అనంతపురం మే 30 నవభూమిబ్యూరో :** కరువు ,చంద్రబాబు రెండు కవల పిల్లలు లాంటివారని, చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో కరువు వెంటాడుతోంది. అబద్దాలు చెప్పడంలో చంద్రబాబు నాయుడుకు మించిన వారు ఎవరూ లేరు. ఎప్పుడు అబద్ధాలు చెబుతూ ప్రజలతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చని ఘనత చంద్రబాబుకు దక్కుతుంది. అలాంటి వ్యక్తి కరువుకు అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని వైసీపీ నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విమర్శించారు.శుక్రవారం అనంతపురం నగరంలోని రెండవ రోడ్డు లోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో నుంచి దిగిపోతున్నామనే బాధ మహానాడులో చంద్రబాబు ప్రసంగంలో స్పష్టంగా కనిపించింది. అందుకే ఆయన వైకుంఠపాలి ఆన కండి అన్నాడు. అంటే వైకుంఠపాలిలాగా మమ్మల్ని మింగవద్దని ప్రజలు కోరుకున్నాడు. నువ్వేమో సూపర్%-%6 పేరుతో అపద్ధాలు చెప్పి ఎక్కడ లేని హామీలన్నీ ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని గద్దె ఎక్కావు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమి చేశావంటే...సంవత్సరం కాలంలో రాష్ట్రాన్ని ఏ గతి పట్టించారంటే తెలుగు ప్రజలందరూ తాము దగా పడ్డామనే అభిప్రాయానికి వచ్చారు. టిడిపి, జనసేనతో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ ఇదే భావనలో ఉన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి తొలి ఏడాది నుంచే హామీ ఇచ్చిన నవరత్నాల పథకాలను అమలు చేస్తూ వచ్చారు. రెండో ఏడాది నుంచి అమలు చేస్తామని చెప్పిన రైతు భరోసా పథకాన్ని కూడా తొలిఏడాదిలోనే అమలు చేశారు. చెప్పిన ప్రతి మాట నిలబెట్టుకుని ఐదేళ్లపాటు సంక్షేమ పథకాలు అమలు చేశారు. ప్రజలను తమ కన్నబిడ్డల్లా చూసుకున్నారు. కోవిడ్ సమయంలో 78 వేల కోట్ల రూపాయలు పన్నుల రాబడి తగ్గిపోయినా, ఖజానా ఖాళీ అయినా ఇచ్చిన తేదీ ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా ప్రతి ఇంటికీ ఆశా వర్కర్లు, వాలంటీర్లనుపంపి మెడిషన్స్ సరఫరా చేశారు. నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రతినెలా వెయ్యి రూపాయలు డబ్బులు ఇచ్చారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ప్రత్యేక కోవిడ్ ఆస్పత్రులు ఏర్పాటు చేశారు. క్వారంటైన్లు ఏర్పాటు చేశారు. చివరకు దేశ ప్రధాని నరేంద్రమోదీ సైతం ఒప్పుకునేలా కోవిడ్ సమయంలో రాష్ట్రాన్ని కాపాడారు. దేశానికే ఆదర్శమయ్యారు. మరోవైపు అభివృద్ధి కూడా బ్రహ్మాండంగా చేశారు. ఆర్బర్లు, పోర్టులు నిర్మించారు. మెడికల్ కళాశాలల ను నిర్మించారు. పోలవరానికి గేట్లు బిగించి ఒక రూపం తీసుకొచ్చారు. వెలిగొండను దాదాపు పూర్తి చేశారు. గండికోట నుంచి చిత్తూరు జిల్లాకు నీరిచ్చేందుకు గాలేరు%-%నగరి ద్వారా



హంద్రీనీవాకు లింకు చేసే పథకాన్ని తీసుకొచ్చి 2 వేల కోట్లు ఖర్చుకూడా చేశారు. అలాగే సచివాలయాలు, ఆర్‌బికేలు, వెల్‌నెస్‌సెంటర్లు ఇలా అభివృద్ధి చేశారు. ఇలా జగన్ చెప్పుకోవడానికి వంద ఉన్నాయి. మీ ఏడాది కాలంలో చెప్పుకోవడానికి ఏ ఒక్కటైనా ఉందా? ప్రజల చెవుల్లో పూలు పెట్టడం తప్పితే ఏమి చేశారు.సూపర్ సిక్స్ అమలే చేయలేదు కాని అప్పుడే ఆరు శాసనాలు అంటున్నారు. అన్నీ అమలు చేశానని చంద్రబాబు అంటున్నారు. అల్జీమర్స్ పీక్స్‌కు వెళ్లిందా? లేదంటే కుర్చీని లోకేష్‌బాబు లాక్కొనే టైం వచ్చిందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటిదాకా పింఛన్లు తప్ప ఏమైనా చేశారా? కరెంటు బిల్లులు పెంచనని చెప్పిన చంద్రబాబు తొలి ఆర్నెళ్లలోనే ప్రజల ముక్కు పిండి 1800 కోట్లు వసూళ్లు చేయలేదా? ఇది కనిపించలేదా? డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశాడు. తొలి సంతకం అంటూ చేసిన దానికి విలువ లేకుండా చేశారు.ఉద్యోగులను ఊరించి ఉడికిస్తున్నావు. నిరుద్యోగులంతా ప్రభుత్వంపై ఈరోజు కారాలు, మిరియాలు నూరుతున్నారు. ప్రచార ఆర్భాటాలతో వికృత చేష్టలతో, వికటహాసాలతో వైఎస్సార్‌సిపి కార్యాలయాల కూల్చివేతతో ప్రభుత్వాన్ని మొదలుపెట్టారు. మీ ఔరంగజేబు పరిపాలన మెడికల్ కళాశాలల అమ్మకాలతో, సచివాయాలు, ఆర్బీకేలతో రద్దు, వాలంటీర్ల రద్దుతో, వెనుకబడిన ప్రాంతాల తాగు, సాగునీటి ప్రాజెక్టుల రద్దుతో, మహిళా సాధికార వ్యవస్థ రద్దుతో, విద్యార్థుల భవిష్యత్తును చిదిమేస్తూ, ఉన్న ఉద్యోగాలను రద్దు చేస్తూ, నిరుద్యోగులను మోసం చేస్తూ వ్యవస్థలన్నీ నాశనం చేస్తున్నారు. లాఅండ్ ఆర్డర్ అనే పదానికి అర్థమే లేకుండా పోయింది. పోలీసులను గూర్కాలుగా వాడుకుంటున్నారు. అరాచక రాజ్యం, రౌడీ రాజ్యం, గూండారాజ్యం ఏర్పాటు చేశారు. పథకాల కోసం గొంతెత్తితే గొంతుకోస్తారేమోననే భయాన్ని సృష్టించారు.వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులను జైళ్లకు పంపి దాన్ని గొప్పలుగా చెప్పుకుంటున్నారు. రెడ్‌బుక్ గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు. అధికారం ఇచ్చింది ఇందుకేనా అనే చర్చ ప్రజల్లో మొదలైంది. రాష్ట్రానికి నేను బ్రాండ్ అంబాసిడర్ అని చెప్పుకునే చంద్రబాబూ...కరువుకు నీవే బ్రాండ్ అంబాసిడర్. అపద్ధాలకు నువ్వే బ్రాండ్ అంబాసిడర్, రాష్ట్రాన్ని దగా చేయడానికి, వెన్నుపోటుకు నువ్వు బ్రాండ్ అంబాసిడర్. అలాంటి చంద్రబాబు ఇంకా ప్రజలకు చెవులో పూలు పెట్టే మాటలు మాట్లాడు తున్నారు.సంక్షేమ పథకాల పేరుతో 3 లక్షల కోట్లు నేరుగా జనాలకు ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించిన జనాలకు మనం పథకాలు ఎందుకివ్వాలనే ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. అందుకే తాము పెట్టుబడులు పెట్టినా, తాము భూములు కొన్న అమరావతి ప్రాంతంలో 2 లక్షల కోట్లు ప్రజల సంపదను పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. 6 కంపెనీలకు లక్ష కోట్లు పనులిచ్చారు. వారిద్వారా సగం డబ్బును దొబ్బే కార్యక్రమాన్ని చేస్తున్నారు.చంద్రబాబుకు నిధులు పారించే తపన ఉంది తప్ప నీళ్లు పారించే తపన లేదు. అందుకే రాయలసీమకు కాని, గ్రేటర్ రాయలసీమకు గాని ఎక్కడా తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదు. ఈ ప్రాంతంలో తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మొదలుపెట్టి దాదాపు పూర్తిస్థాయికి తీసుకొచ్చిన ఏ ప్రాజెక్ట్‌లను చంద్రబాబు ప్రాధాన్యతగా తీసుకోవడం లేదు.గండికోట నంచి గాలేరు%-%నగరి ద్వారా చిత్తూరు జిల్లాకు 20 టిఎంసిల నీళ్లు తీసుకెళ్లేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ఒక పథకం తీసుకొచ్చి సగానికి పైగా పనులు చేస్తే అలాంటి ప్రాజెక్ట్‌ను చంద్రబాబు రద్దుపరిచాడు. హంద్రీనీవా మొదటిదశను 6300 క్యూసెక్కులకు వెడల్పు చేసి 23 టిఎంసిల నీటిని అదనంగా తీసుకొచ్చే పనులను ప్రారంభిస్తే ఆ ప్రాజెక్ట్‌ను రద్దు చేశారు. ఈ ప్రాంత ప్రజలకు దాదాపు 43 టిఎంసిలను నష్టం చేకూర్చారు చంద్రబాబు.ఇలాంటి చంద్రబాబు కడపకు వచ్చిన నేను రాయలసీమ బిడ్డనా, రాజశేఖర్‌రెడ్డి రాయలసీమ బిడ్డనా అని అంటున్నాడు. నువ్వు రాయలసీమ బిడ్డవు కాదు రాయలసీమ ద్రోహివి. రాయలసీమ అంటే రాజశేఖర్‌రెడ్డి అడ్డా.ఇప్పటికైనా మీరు సొంత డబ్బాలు కొట్టుకోవడం మానండి. రాయలసీమ ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయి. ఈ ప్రాంత ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి వెంట కవాతు నిర్వహించనున్నారు. రాయసీమకు అన్యాయం చేయాలని చూస్తే చంద్రబాబు ఖబడ్దార్. మీరు గద్దె దిగడం ఖాయం. రామారావును కొట్టి తరిమేసినట్లు ఆయన కుటుంబ సభ్యులను తరిమేశారా? అనే అనుమానం వస్తోంది. లేదంటే వారే నారా వారి కుటుంబాన్ని వెలివేశారా?. బాలకృష్ణ కూడా రాకపోవడానికి కారణం ఏంటి. టిడిపికి పట్టిన ఖర్మ ఏంటంటే...చివరకు ఏఐని వినియోగించుకుని తిమ్మిని బొమ్మిని చేయెచ్చు. అలాగే ఏఐ టెక్నాలజీ విధానంతో నా అల్లుడు, నా మనువడు అని చెప్పించుకునే ఖర్మకు దిగజారారు. నారా వారి పాలన సారా కంపు కదుతోంది. పైనున్న ఎన్టీఆర్ కూడా చూస్తుంటాడు. టైం వచ్చినప్పుడు ఆయన కూడా మొట్టికాయలు వేస్తాడు అని ఎద్దేవా చేశారు.

# రంగా విగ్రహాలు..రగిలిన ఆందోళనలు!

**అంతర్వేది-నవభూమి :** డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో గురువారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొత్తపేట సెంటర్‌లో బుధవారం అర్ధరాత్రి వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఒక వర్గంవారు రాత్రికి రాత్రే ఏర్పాటు చేశారు. మరొక వర్గంవారు విగ్రహ ఏర్పాటును వ్యతిరేకించి పోలీసులకు తెలియచేయడంతో పోలీసులు తెల్లవారుజామున విగ్రహాన్ని తొలగించారు. దీంతో ఆగ్రహించిన కాపు సంఘాల నాయకులు, గ్రామస్తులు విగ్రహాన్ని తొలగించిన ప్రదేశంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేస్తూ ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఈ తరుణంలో పోలీసులు, రంగా అభిమానులకు మధ్య తోపులాట జరిగింది. రాజోలు నియోజకవర్గ నాయకులు, కాపు సంఘాల నాయకులు, మహిళలు రోడ్డుపై బైఠాయించి రంగా విగ్రహాన్ని యథాస్థానంలో ఏర్పాటుచేయాలని నినాదాలు చేశారు. పోలీసులవో వాగ్వాదం చేస్తూ రంగా విగ్రహాన్ని తీసిన చోటే గ్రామస్తులు పెట్టారు. ఈ తోపులాటలో రంగా విగ్రహం చేయి విరిగింది. అనంతరం విగ్రహానికి దండలు వేసి కాపు సంఘ నాయకులు, మహిళలు ధర్నా చేశారు. ఉదయం 6 గంటల నుంచి ఇరువర్గాలతో చర్చలు జరుపగా అమలాపురం ఆర్డీవో మాధవి, డీఎస్పీ మురళీమోహన్ ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కోసం ఎదురుచూడ సాగారు. మధ్యాహ్నానికి ఎమ్మెల్యే సంఘటనా స్థలానికి వచ్చి పరిస్థితిని పరిశీలించి ఇరువర్గాలతో చర్చలు జరిపారు. ఇరువర్గాల నుంచి చెరొక ఐదుగురు సభ్యులను స్థానిక పంచాయతీ భవనంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేసి వారితో మాట్లాడి పరిస్థితులు చేజారిపోకుండా శాంతింపచేశారు. అన్నివర్గాల నాయకుల విగ్రహాలకు ఇబ్బంది లేకుండా విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విగ్రహం ఎత్తు, దిమ్మ, నిర్మాణాలు సక్రమంగా అవతలవారి డిమాండ్ల మేరకు విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇచ్చి ఇరువర్గాలతో శాంతియుతంగా చర్చలు జరిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్, రాజోలు సీఐ నరేష్‌కుమార్, రాజోలు, సఖినేటిపల్లి, మలికిపురం ఎస్ఐలు పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నారు. సీఐ నరేష్, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
8 | విజయవాడ
శనివారం
31,మే,2025

# సీపీఐ జెండా పేదలకు అండ

**బాపట్ల - నవభూమి :** సీపీఐ జెండా బడుగు జీవులకు అండ అని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. రేపల్లె నియోజకవర్గం కల్లిపాలెం గ్రామంలో శుక్రవారం సీపీఐ గ్రామ మహాసభలో సీపీఐ జెండాను రేపల్లె నియోజకవర్గ కన్వీనర్ నంబూరి సత్యం అవిష్కరించారు. అనంతరం సింగరకొండ మాట్లాడుతూ సీపీఐ 100 ఏళ్ల చరిత్ర కలిగి పేదలు బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకులు, కూలీలకు అండగా ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసిందన్నారు. పనికి తగిన వేతనం దొరల పాలనకు చరమగీతం పాడి ప్రజలు స్వాతంత్రంగా స్వేచ్ఛగా బ్రతికేందుకు సీపీఐ జెండా నిరంతరం అండగా ఉంటుందన్నారు. 100 ఏళ్లు గడిచిన సందర్భంగా జిల్లాలో సీపీఐ పార్టీ అభ్యున్నతి కోసం గ్రామ శాఖలు నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పోరాటాలే ఊపిరిగా పేద బడుగుల అభ్యున్నతే ధ్యేయంగా సీపీఐ నిరంతరం ప్రజల పక్షాన ఉంటున్నారు. అనంతరం కల్లిపాలెం గ్రామ శాఖను ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. కంతేటి శ్రీనును శాఖ కార్యదర్శిగా, సహాయ కార్యదర్శులు ఉప్పు చంద్రయ్య, నంబూరి రాధ, కమిటీ మెంబర్లగా ఉప్పు కోటయ్య, బొజ్జా దావీదులను ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. జూల్కై 23వ తేదీన అద్దంకి పట్టణంలో జరిగే సీపీఐ జిల్లా మహాసభలో పాల్గొనాలని ఏకీగ్రవంగా తీర్మానించారు.



## మాడుగులలో ఉచిత ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



**మాడుగుల మే 31 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గల వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఉచిత ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి జిల్లాకు చెందిన ఏడి జి జోగినాథ్ , త్రివేణి , అను ప్రియదర్శిని , మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని రిజిస్ట్రేషన్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారస్తులు చిన్న తరహా పరిశ్రమల యజమానులు మీ వ్యాపారానికి అధికారిక గుర్తింపు బ్యాంకు రుణ సదుపాయాలు పొందే సమయంలో ఈ ఉచిత ఉద్యమ్ రిజిస్ట్రేషన్ అవసరం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు చిన్న తరహా పరిశ్రమ యజమానులు అధికంగా పాల్గొన్నారు.

## మోద కొండమ్మ అమ్మవారి పండుగ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



**మాడుగుల మే 31 నవభూమి :**మాడుగుల : జూన్ 3 న జరగబోయే ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పండుగ ఏర్పాట్లపై శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ వెంకట రాజారాం ఆధ్వర్యం లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర రోజు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ వారు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అలాగే జాతరలో ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.అప్పారావు , తహసిల్దార్ కె.రమాదేవి , ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు , ఎస్ఐ నారాయణరావు , సిడిపిఓ శ్రీదేవి , పంచాయతీఈవో మూర్తి బాబు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## నియామక పత్రాలను అందజేసిన జడ్పీ చైర్మన్ గిరిజమ్మ





**అనంత పురం మే 30 నవభూమి :**స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని, చైర్ పర్సన్ చాంబర్ లో జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న ఐదుగురు ల్యాబ్ అసిస్టెంట్లు, ఒకరు రికార్డ్ అసిస్టెంట్ మొత్తం ఆరుమందికి జూనియర్ సహాయకులుగా పదోన్నతులు కల్పిస్తూ, కే భీమయ్య - జడ్పీ.హెచ్.యస్ గుమ్మగట్ట, యస్.ఫక్రుద్దీన్ జడ్పీ.హెచ్.యస్ సిద్దరాంపురం, యస్.లక్ష్మన్న - యం.పి.పి విడపనకల్, పి. సాదభాష-జడ్పీ.హెచ్.యస్ తొగరకుంట, యం. హరికృష్ణ -యం.పి.పి చిలమత్తూరు ,బి. వెంకటేశులు-జడ్పీ .హెచ్.యస్ (గర్ల్స్)కళ్యాణదుర్గం నకు నియమిస్తూ పదోన్నతుల ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులు జిల్లా ప్రజా పరిషత్ కు మంచి పేరు తీసుకువచ్చేలా మరింత భాద్యతగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఇంచార్జి ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పార్టీ అధ్యక్షులకు రేపు ఉదయం 10 గంటలకు సోమవరప్పాడు గ్రామాలలో వాటర్ ట్యాంకులు శంకుస్థాపన



**దెందులూరు మే 30 నవభూమి:**దెందులూరు మండలంలో ఉన్నటువంటి గ్రామ పార్టీ అధ్యక్షులకు క్లస్టర్ ఇంచార్జలకు, యూనిట్ ఇంచార్జలకు బూత్ కన్వీనర్సకు బ్యాంకు అధ్యక్షులకు ప్రస్తుత సర్పంచులకు,మాజీ సర్పంచులకు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులకు మరియు అన్ని అనుబంధ విభాగాల కార్యకర్తలు రేపు ఉదయం 10 గంటలకు చల్ల చింతలపూడి గాలాయగూడెం గోపన్నపాలెం కొత్తపల్లి సోమవరప్పాడు గ్రామాలలో వాటర్ ట్యాంకులు శంకుస్థాపన కార్యక్రమం మన ప్రియతమ నాయకులు చింతమనేని ప్రభాకర్ వస్తున్నారు, కావున ప్రతి కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నామని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తెలిపారు.రూట్ మ్యాప్:::: మొదటగా ఉదయం 10 గంటలకు చల్ల చింతలపూడి తరువాత గాలాయిగూడెం తరువాత గోపన్నపాలెం, కొత్తపల్లి, సోమవరప్పాడు గ్రామాల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నానిబాబు, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, కస్టర్ ఇన్చార్జిలు గారపాటి కొండయ్య చౌదరి, బొడ్డేటి మోహన్ బాబు, ఇప్పిలి వెంకటేశ్వరరావు, పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు, వెన్నమనేని రాజా, పూజారి శ్రీనివాసరావు పలువురు నాయకులు ఉన్నారు.

# 55 ఏళ్ల ఐకమత్యం ఆదర్శం: సిఐటియు

◆ నేడు సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన మండల కార్యదర్శి సాయికిరణ్
◆ 1970 మే 30న కలకత్తాలో ఏర్పాటు అయిన సిఐటియు ◆ సిఐటియు పయనం అంటే వంచన, అన్యాయంపై ప్రతిఘాతం







**కుక్కునూరు నవభూమి (విలేఖరి)మే 30 :-** ఐక్య పోరాటలతోనే హక్కులు సాధ్యం అవుతుంది.అని సిఐటియు కుక్కునూరు మండల ప్రధాన కార్యదర్శి యర్నం సాయికిరణ్ అన్నారు. శుక్రవారం నాడు సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలో పలు చోట్ల జెండా ఆవిష్కరణలు చేశారు. కుక్కునూరు మండల కేంద్రంలో జిసిసి కార్యాలయం వద్ద కార్మికుల కర్షక,ఐక్యత సిఐటియు జెండాను మండల కార్యదర్శి సాయికిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ,1970 మే 30వ తేదీన కలకత్తాలో విశాల భారత కార్మికవర్గాని ఐక్యం చేసే లక్ష్యంతో ఐక్యత,పోరాటం నినాదంతో మొట్టమొదటి మహాసభలో సిఐటియు ఏర్పాటు అయ్యి కార్మిక, కర్షక,పేద మధ్య తరగతుల కోసం అనేక పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం సిఐటియు అని కొనియాడారు. శ్రమ దోపిడీకి గురి అవుతూ కాలంతో సంబంధం లేకుండా పని చేస్తున్న అన్ని రంగాల కార్మికులను సంఘటిత పరిచి సమస్యలు పై నిరంతరం ఉద్యమించడం జరుగుతుంది అని అన్నారు.సిఐటియు పయనం అంటే వంచనపై ప్రతిఘాతం, అన్యాయం పై తిరుగుబాటు,కానీ ఆశలపై ఆధిపత్యం కాదని,హక్కుల కోసం పోరాటం అని, చేతులు కలిపితే చరిత్ర మారుతుంది. ఐక్యత శక్తి పోరాటమే లక్ష్యం అని అన్నారు. నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు కలిసి కట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు,సిఐటియు మండల కోశాధికారి బాడీస సుజాత, ఉపాధ్యక్షులు షేక్ వలిపాషా,సహాయ కార్యదర్శి తిరోజుల సురేష్,గిరిజన సంఘం మండల అధ్యక్షులు శ్యామల లక్ష్మణరావు,డి.వై.ఎఫ్.ఐ నాయకులు పులదాసు రమేష్,నాయకులు నిర్మల వెంకటేశ్వర్లు,కారం రమేష్,అన్నపూర్ణ, మంగ,భవాని,ముత్తేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మహారాణి అహల్యా బాయి హెూల్కర్ ...

◆ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ ◆ ఏలూరులో ఘనంగా అహల్య బాయ్ హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి వేడుకలు







**దెందులూరు మే 30 నవభూమి :**పాలనా నైపుణ్యం, సేనా నాయకత్వంతోపాటు సనాతన ధర్మ వెలుగులను దేశమంతటా వ్యాపింపజేసిన ఆదర్శ మహారాణి అహల్యా బాయి హెూల్కర్ అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు ఏలూరులో పవిత్రమూర్తి అహల్యబాయ్ హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి వేడుకలను ఏలూరు జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం టొబాకో మర్చంట్స్ కళ్యాణ మండపం లోని జూపల్లి సత్యనారాయణ హాలులో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడుతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, సంఘం ప్రముఖులు హాజరై అహల్యబాయ్ హెూల్కర్ సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గారపాటి చౌదరి మాట్లాడుతూ అహల్య భాయ్ జీవితం నుండి విలువలు, సాహసం, దూరదృష్టి, న్యాయభద్ధమైన పరిపాలన, సామాజిక సంస్కరణలు స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నారు. మహ్మదీయుల కాలంలో కూల్చిన కాశీ, సోమనాథ్, ద్వారక, మధుర, రామేశ్వరం వంటి అనేక దేవాలయాలను ఆమె పునరుద్ధరించారని, నరేంద్ర మోదీ ప్రభుత్వం అహల్య భాయ్ హెూల్కర్ స్ఫూర్తితోనే నారీ శక్తి వందన్ పేరుతో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టాన్ని చేశారన్నారు. సుమారు 30 సంవత్సరాల పాలనలో అహల్య బాయ్ రాజ్యాంలో ఎప్పుడూ కరువు కాటకాలు సంభవించలేదన్నారు. ఆమె పాలనలో ఇండోర్ ఒక సుసంపన్నమైన వ్యాపార సైనిక కేంద్రంగా రూపుదిద్దారన్నారు. ఆమె హిందూ దేవాలయాల జీర్ణోద్ధరణ, నూతన ఆలయాలు నిర్మాణం, ధర్మశాలలు, నదీ తీరాలలో భక్తుల కోసం ఘాట్ల నిర్మాణం ఇలా సనాతన ధర్మ వెలుగులను దేశమంతటా వ్యాపింపజేసిన రాజమాత దేవీ అహల్యబాయి హెూల్కర్ సేవలకు గుర్తింపుగా ఇండోర్ లోని విమానాశ్రయానికి దేవీ అహిల్యబాయ్ హెూల్కర్ విమానాశ్రయం గా నామకరణం చేశారన్నారు.ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, జనసేన పార్టీ నాయకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్,బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ తదితరులు అహిల్యబాయ్ సేవాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్ కృష్ణ, కట్నేని కృష్ణ ప్రసాద్, శరణాల మాలతీ రాణి, జిల్లా ప్రోగ్రాం కన్వీనర్ కన్వీనర్ కోటప్రోలు కృష్ణ, మహిళ జిల్లా అధ్యక్షురాలు అడపా శోభారాణి, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు సుభద్ర దేవి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుసుమ కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు నగరపాటి సత్యనారాయణ, నడపాన దాన భాస్కర్, దెందులూరు బీజేపీ కన్వీనర్ గుమ్మడి చైతన్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నడపాన వాణి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అడపా సురేష్, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్, బిజెపి సీనియర్ నాయకులు నాగం శివ, ఏలూరు అసెంబ్లీ కన్వీనర్ గాదె రాంబాబు మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో వీర నారీ మణులు పాల్గొన్నారు.

### బాలకార్మిక రహిత జిల్లాగా

# తీర్చిదిద్దడానికి అధికారులు కృషిచేయాలి

జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల నవభూమి :** బాపట్ల ను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. శుక్రవారం, స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో బాల కార్మికుల నిర్మూలనపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ మాసమును చైల్డ్ డ్రైవ్ మాసంగా ఎన్ సి పీసీఆర్ సూచనల మేరకు నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు, 2009వ సంవత్సరంలో విద్యాహక్కు చట్టం ప్రకారం 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ విద్యాభ్యాసం చేయాలని పార్లమెంటులో సవరణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2016 సంవత్సరంలో చైల్డ్ లేబర్ రెగ్యులరైజేషన్ అండ్ ప్రొహిబిషన్ యాక్ట్ తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రకారంగా 14 సంవత్సరాలలోపు పిల్లలు కార్మికులు గా పని చేయకూడదని ఆయన తెలిపారు. 2002 సంవత్సరం నుండి జిల్లాలో డిటిఎఫ్ ఏర్పాటు చేసి ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తూ చైల్డ్ లేబర్ ను తగ్గించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో గ్రానైట్ క్వారీలు, ఇసుక రీచ్ లు, ఫ్యాక్టరీలు, హేచరీస్, జీడిపప్పు, చేపలు, రొయ్యలు ప్రాసెసింగ్ కేంద్రాల వద్ద, హెూటల్లు, షాపులు, రిసార్టు లలో తనిఖీ చేయాలని ఆయన అన్నారు. అక్కడ పనిచేసే 14 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారిని పనిలో పెట్టిన వ్యక్తుల యొక్క వివరాలు తెలుసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. ఆ పిల్లలను రియాబిటేషన్ సెంటర్ లకు తీసుకువచ్చి వారికి రక్షణ కల్పిస్తూ, పాఠశాలలో జేర్చాలని ఆయన అధికారులకు, డిటిఎఫ్ సభ్యులకు సూచించారు. బాల కార్మికుల చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీల ద్వారా కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజలు ఎక్కడైనా బాల కార్మికులను గుర్తించిన యెడల 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని ఆయన తెలిపారు. వివరాలు తెలిపిన వారి సమాచారమును గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లను జిల్లా అధికారుల గ్రూపులో ఉంచాలని లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు ఎక్కడైనా బాల కార్మికులను గుర్తించిన యెడల డి. టి. ఎఫ్ సభ్యులకు తెలియజేసి బాల కార్మికులను సంరక్షించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట శివప్రసాద్, పిల్లల సంరక్షణాధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్య దొరుకుతుంది

హెచ్.ఎం నారాయణ రెడ్డి



**కాశినాయన నవభూమి మే (30):**కాశినాయన మండలం గొంటువారిపల్లె గ్రామములో శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ బి.నారాయణరెడ్డి, టీ డీ పీ యువ నాయకులు కొండా రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలసి క్యాంపెయినింగ్ నిర్వహించారు. గ్రామములోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారి ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలలో జరిగే బోధన పద్ధతుల గురించి క్షుణ్ణంగా వివరించారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను బోధిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు,నాణ్యమైన మధ్యాహ్న భోజనం మెనూ గురించి తల్లిదండ్రులకు వివరించారు.మన పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధన కూడా ఉందన్నారు. మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిస్తామని తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. వెంకటరెడ్డి,ఎస్.కిరణ్ కుమార్, ఏ.నరసింహారెడ్డి,యమ్.ఐ.ఎస్ క్వార్డినేటర్ పి. దస్తగిరి,పాఠశాల చైర్మన్ ఓబయ్య,టీడీపీ యువ నాయకులు గణితం విశ్వనాథ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## "కూటమిపాలనలో పంట పొలాలన్నీ సస్యశ్యామలం": దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వెల్లడి..





**దెందులూరు మే 30 నవభూమి :**దెందులూరు మండలం సత్యనారాయణపురం వద్దగల గోదావరి కాలువ పూడికతీత పనులను శుక్రవారం సాయంత్రం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు స్థానిక నీటి సంఘం అధ్యక్షులు, సభ్యులు, స్థానిక కూటమి నాయకులు మరియు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు..ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో పంట కాలువలకు సంబంధించి పూడికతీత పనులు, గేట్ల మరమ్మతులు గాని, నూతన గేట్ల ఏర్పాట్లు గాని చేయకుండా ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అనేక అంశాలను నిర్లక్ష్యం చేయడం వలన రైతులకు సాగునీరు అందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన చర్యల వలన రైతులకు పంటలు సస్యశ్యామలంగా అందుతున్నాయని, అదేవిధంగా రాబోయే సీజన్లో రైతులకు సాగునీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండటం కోసం గోదావరి కాలువలో పూడికతీత సహా పలు మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని, త్వరితగతిని ఈ పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించడం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారులి వారి వెంట గోదావరి కాలువ డీసీ చైర్మన్ వెలమాటి రాంబాబు, సత్యనారాయణపురం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు పోతునూరు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు, ఇరిగేషన్ అధికారి సుబ్రమణ్యం

## నిత్యవసర సరుకులను చౌక దుకాణాల వద్దనే ప్రజలకు పంపిణీలు చేయాలి






**బాపట్ల - నవభూమి :** రేషన్ కార్డుల ద్వారా జూన్ 1వ తేదీ నుంచి నిత్యవసర సరుకులను చౌక దుకాణాల వద్దనే ప్రజలకు పంపిణీ చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పౌర సరఫరాలశాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి శుక్రవారం సంయుక్తంగా వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. చౌక దుకాణాల లైసెన్స్ లు సంబంధిత దస్త్రాల పరిశీలన ఈనెల 31 వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. దుకాణాల వద్దనే సరుకుల పంపిణీ ఉంటుందనే విషయంపై విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. దుకాణాలలోని ఇ-పాస్, వేయింగ్ మిషన్లను తూనికలు కొలతలుశాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. దివ్యాంగులు, 65 సంవత్సరాలు నిండిన వృద్ధులైన లబ్ధిదారుల ఇంటి వద్దకు డీలర్లు వెళ్లి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను విధిగా పాటించాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 4.70 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. అందులో వృద్ధులు, దివ్యాంగులైన లబ్ధిదారులు 67,800 మంది ఉన్నారన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి సరుకులు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు పర్యవేక్షణతో చర్యలు తీసుకోవాలన్నారు. చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్, తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
9 విజయవాడ
శనివారం
31,మే,2025




# తెనాలిలో యువకులను పోలీసులు కొట్టడం దారుణమైన చర్య

**బాపట్ల - నవభూమి :** తెనాలి పట్టణంలో దళిత, మైనార్టీలకు చెందిన ముగ్గురు యువకులను పోలీసులు నడిరోడ్డుపై కొట్టడం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. చీరాల పట్టణంలోని శుక్రవారం జరిగిన సీపీఐ మండల గ్రామ శాఖల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ పోలీసులు అత్యుత్సాహంతో యువకులను అతి దారుణంగా బహిరంగగా మానవత్వం లేకుండా లాఠీలతో కాళ్లతో విచక్షణా రహితంగా కొట్టడం సరైన విధానం కాదన్నారు. పోలీసు సిబ్బందిపై దాడికి యత్నించిన చాలా మంది నాయకులకు పోలీసులు ఇదే శిక్ష వేయగలరా అని ప్రశ్నించారు. కేవలం దళిత మైనార్టీ వర్గాలకు చెందిన వ్యక్తులపై కక్షపూరితంగా రాష్ట్రంలో పోలీస్ శాఖ వ్యవహరిస్తుందన్నారు. చట్టానికి ఏ ఒక్కరూ అతీథులు కాదని చట్టం అందరికి సమానమే అని ఇదే చర్యలు అన్నీ వర్గాల ప్రజలపై నాయకులపై ప్రదర్శించగలరా అని పోలీసు శాఖను సింగరకొండ ప్రశ్నించారు. నడిరోడ్డుపై యువకులను దారుణంగా కొట్టడం కచ్చితంగా రాజ్య హింసేనని పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు చట్టబద్ధం వ్యవహరించాలని, రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు తగవన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తుల శామ్యూల్, నాయకులు మేడా వెంకట్రావు చీరాల నియోజక వర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్ బాబు, చీరాల మండల కార్యదర్శి కె వీరాంజనేయులు, వేటపాలెం మండల కార్యదర్శి బి వేంకటేశ్వర రెడ్డి, సీపీఐ శాఖా సెక్రటరీలు ఎం సాంబశివరావు, జి దుర్గా ప్రసాద్, ఏ నాగమణి, పి రమేష్, బి లీలా సుఖేశ్వరరావు, యు రామమోహన్ రావు, పి నాగమణి, సీపీఐ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుండి రేషన్ దుకాణాల వద్దే సరుకులు తీసుకోవాలి

### బాపట్ల తహసీల్దార్ సలీమా



**బాపట్ల - నవభూమి :**బాపట్ల మండలంలోని రేషన్ కార్డుదారులు రేపటి నుంచి రేషన్ దుకాణాల వద్ద సరుకులు తీసుకోవాలని శుక్రవారం తహసీల్దార్ సలీమా తెలిపారు. డీలర్లు రేషన్ కోసం వచ్చే కార్డుదారులను క్యూలో నుంచో పెట్టవద్దని సూచించారు. సరుకులు ఇచ్చిన అనంతరం రసీదులు వెంటనే ఇవ్వాలని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు డీలర్లు ఇంటి వద్దకే వచ్చి సరుకులు ఇస్తారని చెప్పారు.ఇకపై ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయి. ఎవరైనా వారం రోజుల లోపల, అంటే 1వ తేదీ నుంచి 15వ తేదీ మధ్య ఎప్పుడైనా వెళ్లి రేషన్ తీసుకోవచ్చు అని తహసీల్దార్ సలీమా తెలిపారు.

# ప్రతి శుక్రవారం అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు



**బాపట్ల - నవభూమి :** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీ లోని నిరు పేద మహిళలు 20 మందికి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సుభాని,ప్రభాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష,షేక్ ఇబ్రహీం, బహదూర్ బాష,షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధినేత చంద్రబాబుకు రూ.10 లక్షల చెక్‌ను అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంత పురం మే 30 నవభూమి :**పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలుగుదేశం పార్టీకి తన వంతు విరాళంగా 10 లక్షల రూపాయల చెక్కును పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందజేశారు. కడపలో జరిగిన రాష్ట్ర మహానాడు వేదిక సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పార్టీకి రూ. 10 లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించి అందుకు సంబంధించిన చెక్కును పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు అందజేశారు.

# చెత్త సేకరణపై సూక్ష్మస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేశాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మే 30 నవభూమి :**ప్రతిరోజు ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించే విషయంపై సూక్ష్మస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండియోగాంధ్ర 2025 క్యాంపెయిన్, పీఎం సూర్య ఘర్, సానుకూల ప్రజా అవగాహన తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సీఎస్ విసి లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతిరోజు ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించే విషయంపై సూక్ష్మస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ అంశంలో డి.పి.ఓ,మునిసిపల్ కమిషనర్లతో ప్రత్యేకంగా సమీక్షించామని రెండు వారాల నుంచి ప్రత్యేక డ్రైవ్ ను కూడా చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు.లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మాలోల,మున్సిపల్ కమిషనర్ బాలస్వామి,డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, టూరిజం అధికారి జయ కుమార్ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్చూరు అభివృద్ధికి

# ఎమ్మెల్యే ఏలూరి సాంబన్న కృషి ఫలితం

◆ జెడ్పి నిధులతో రూ.93.50 లక్షల మంజూరు ◆ స్మశాన వాటికలు, గ్రామీణ రోడ్లు, ప్రహరీ నిర్మాణాలు







**పర్చూరు, మే 30 (నవభూమి)** పర్చూరు నియోజకవర్గ అభివృద్ధికి లక్ష్యంగా ఎమ్మెల్యే ఎలూరి సాంబశివరావు చేసిన కృషి ఫలితంగా, జిల్లాపరిషత్ జనరల్ ఫండ్ నుంచి రూ.93.50 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి (సీఈవో) ఉత్తర్వులతో ఈ నిధులు విడుదలయ్యాయి. గ్రామీణ రోడ్లు, స్మశానవాటికలు, మంచినీటి వసతులు, ప్రహరీ గోడల నిర్మాణాల వంటి అనేక అభివృద్ధి పనులకు ఈ నిధులు ఉపయోగించనున్నారు.మంజూరైన ముఖ్యమైన అభివృద్ధి పనులుమార్టూరు మండలం వలపర్ల గ్రామ హిందూ స్మశానవాటికకు రూ.10 లక్షలు,మార్టూరు బండి నాగేశ్వరరావు కాలనీ ఎస్సీ స్మశానవాటికకు రూ.10 లక్షలు,యద్దనపూడి మండలంలో రెండు ప్రాంతాల్లో గ్రావెల్ రోడ్లకు కలిపి రూ.10 లక్షలు, నాగులపాలెం ముస్లిం స్మశానవాటిక ప్రహరీ గోడకు రూ.10 లక్షలు,గొల్లపూడి ఎస్టీ కాలనీలో మంచినీటి వసతికి రూ.3 లక్షలు,ఉప్పుటూరు హోమియోపతి వైద్యశాల బిల్డింగ్‌కు రూ.10 లక్షలు,పూసపాడు గ్రామంలో మూడు రోడ్లకు కలిపి రూ.10.5 లక్షలు,చింతగుంపల హిందూ, ఎస్సీ స్మశానవాటికలకు రూ.10 లక్షలు,కడవకుదురు, కారంచేడు గ్రామాల్లో రోడ్లు, స్మశానవాటిక ప్రహరీ నిర్మాణాలకు రూ.15 లక్షలు.ప్రజలు వ్యక్తం చేసిన హర్షం.ఈ అభివృద్ధి పనులు గ్రామాల ప్రజలలో ఆనందాన్ని కలిగించాయి. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాలు ఇప్పుడు ప్రగతిపథంలోకి అడుగు పెడుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎమ్మెల్యే ఎలూరి సాంబన్న ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రభుత్వ మంత్రులతో తనకున్న సంబంధాలను వినియోగించుకొని భారీగా నిధులను తీసుకొస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి పట్టుదలతో పనిచేస్తున్నారు.గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే సాంబన్నకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ అభివృద్ధి సంకల్పానికి తమ పూర్తి మద్దతు తెలియజేశారు. అభివృద్ధి ప్రదాతగా నిలిచిన ఎమ్మెల్యే ఎలూరి సాంబన్న నియోజకవర్గ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారు.

# పలు వార్డులు పర్యటించిన మున్సిపల్ కమిషనర్









**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో శుక్రవారం ఉదయం నుండి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి విస్తృతంగా పర్యటించారు. పురపాలక సంఘ కార్యాలయం నందు నూతనంగా ఏర్పాటు చేసిన పార్క్ ను పరిశీలించారు, సుందరీకరణ పనులు పూర్తయిన సందర్భంగా పార్కు ను ప్రారంభం చేయడం గురించి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచనలను అనుసరించి త్వరలోనే పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. సూర్యలంక రోడ్ లోని ఆనంద్ నగర్ వద్ద డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పరిశీలించారు.

అనంతరం అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన రికార్డులను తనిఖీ చేశారు. క్యాంటీన్ పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. సంజయ్ గాంధీ కాలనీ వద్ద ప్రధాన డ్రైనేజీ పై గల ఆక్రమణలను దగ్గరుండి సిబ్బందిచే తొలగింప చేయించారు. ఇంకా మిగిలిన ఆక్రమణలను కూడా తొలగించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారి వారైన కె.లక్ష్మీ ఆదేశించారు. స్థానిక 8 వ వార్డు మల్లికార్జున బృందావనం రోడ్డు నందు గల ప్రధాన డ్రైనేజీ పూడిక పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. బృందావనం రోడ్డు దగ్గర నుండి ఉప్పరపాలెం వద్ద నూతనంగా నిర్మించిన మంచినీటి రిజర్వాయర్ (వాటర్ ట్యాంకు) వరకు త్రవ్వ కాలువ వెంబడి క్రితం నిర్మించిన రహదారి అన్యాక్రాంతమైన దృష్ట్యా ఆ రహదారి నందు పిచ్చి చెట్లు పెరిగి సగం భాగం కొందరు గృహాలతో ఆక్రమించిన మీదట నిర్మించిన రహదారి అన్యాక్రాంతం కాకుండా సదరు రోడ్డును సర్వే చేయవలసినదిగా పట్టణ ప్రణాళిక విభాగ అధికారి వారికి ఆదేశాలు జారిచేశారు.13 వ వార్డు రైల్వే ట్రాక్ దగ్గర నుండి మునిసిపల్ కార్యాలయం వద్ద వరకు గల త్రవ్వ కాలువ ప్రధాన డ్రైనేజీ పనులను కూడా పరిశీలించారు.

యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ పూడిక తీత పనులను చేసి పట్టణంలోని అన్ని ప్రధాన డ్రైనేజీలు కలుపుకొని త్వరితగతిన పూర్తి చేసే విధంగా ఒక ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను, ప్రజారోగ్య విభాగ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆయన వెంట మునిసిపల్ ఇంజనీర్ యస్.యస్.ఎస్ కృష్ణా రెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్ కరుణా , పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# అహల్యా భాయ్ హెూల్కర్ 300వ జయంతికి ఘననివాళులు



**అనంతపురం మే 30 నవభూమిబ్యూరో** :దేశవ్యాప్తంగా లోకమాత పుణ్య శ్లోక అహల్యా భాయ్ హెూల్కర్ 300 జయంతి సందర్భంగా జాతీయ పార్టీ పిలుపుమేరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అందులో భాగంగా అనంతపురం బిజెపి జిల్లా కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ గారు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమార్ స్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహల్యా భాయ్ హెూల్కర్ గారు 1725 సంవత్సరంలో మహారాష్ట్రలో చౌండీ అనే గ్రామంలో మే 31 నాడు జన్మించింది. తనకు 8 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు ఖండేల్ రావు హెూల్కర్ తో వివాహం జరిగింది.ఈ దేశంలో మహమ్మదీయులు అనేక దేవాలయాలను ధ్వంసం చేస్తే అహల్య భాయ్ సోమనాథ్ దేవాలయాన్ని, సుమారు 16 కోట్ల వ్యయంతో చార్ధామ్, సప్తపురాలు, 12 జ్యోతిర్లింగాలు ఆలయ నిర్మాణం చేసి, ఆలయాలలో వేద పండితులని నియమించింది. దాదాపు 1000 దేవాదాయాలు పైగా పునర్నిర్మానించింది.వరకట్నానికి వ్యతిరేకంగా అనేక చట్టాలను తీసుకొచ్చింది, మహిళలకు విద్య హక్కును ప్రసాదించింది, బిడ్డలేని వితంతువులకు ఆనాడు వారి ఆస్తిని ప్రభుత్వం జప్తు చేసేది ఆ విధానాన్ని వ్యతిరేకించి పూర్తిగా రూపుమాపింది, బిచ్చమెత్తడాన్ని వ్యతిరేకించి తన రాజ్యంలో బిచ్చగాళ్లు లేకుండా చేసింది, వితంతువుల పిల్లలను దత్తపు తీసుకోంది, ఇలా చెప్పుకుంటూ పోతే తన జీవితం చివరి వరకు బడుగు బలహీన వర్గాల సహాయం చేస్తూనే ఉందని తన జీవితంలో వారి కుటుంబ సభ్యులు తన ముందరే మృతి చెందిన కూడా అధైర్యపరకుండా ముందు నిలబడి సామాజిక సేవలు చేసిందని ఇలాంటి మాతృమూర్తి జీవిత చరిత్ర మరుగున పడేలా గత ప్రభుత్వం చేశారని నరేంద్ర మోడీ గారు అధికారంలోకి వచ్చాక ఇలాగ ఎవరైతే సామాజిక సేవ చేసినటువంటి వారి జీవితాలను ప్రజలకు తెలియజేసేలా కార్యక్రమాలు చేపట్టారని ఆదేశించారని ఇలాంటి ఎంతోమంది జీవితాలను నేటితరం తెలుసుకొని వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి చిరంజీవి రెడ్డి , అంకా ల్ రెడ్డి ప్రతాప్ రెడ్డి ,వెంకటేశ్వర్ రెడ్డి రత్నమయ్య, లలిత్ కుమార్ , దేవి రెడ్డి లక్ష్మీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, తిమ్మారెడ్డి, జిల్లా నలమూరు నుంచి కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి రాకకు పటిష్టమైన ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం . మే30.( నవభూమి ప్రతినిధి) :**రాష ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయు డు పర్యటనకు సంబంధించి ముం దస్తు ఏర్పాట్లు పటిష్టంగావిం చినట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపా రు. శుక్రవారం ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, ముఖ్యమం త్రివర్యులు పర్యటనల కన్వీనర్ పెందుర్తి వెంక టేష్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి కృష్ణారావుల తో కూడిన బృందం చెయ్యేరు గున్నెపల్లి వద్ద హెలిపాడ్ ప్రజావేదిక, చెరువు పూడికతీత పనులు, పార్టీ క్యాడర్ సమావేశ ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పర్యట నలకు సంబంధిం చిన ఏర్పాట్లపై విధులు బాధ్య తలు కేటాయించిన అధి కారులకు పలు సూచ నలు ఆదేశాలు జారీ చేశా రు. పటిష్టమైన ఏర్పాట్ల నడుమ ముఖ్యమంత్రి పర్యటనను ప్రజా వేదిక, బంగారు కుటుంబాల దత్తత, సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ ఇతర కార్యక్రమాలను విజ యవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో ఆర్డీవోలు కె మాధవి, పి శ్రీకర్, డి అఖిల సర్వ శిక్ష అభియాన్ సహాయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి మమ్మీ, ట్రాన్స్కో ఎస్సీ ఎస్ రాజబాబు పంచా యతీరాజ్ ఎస్సీ పి రామకృష్ణారెడ్డి ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ సి సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి వివిధ శాఖలకు చెందిన అధి కారులు పాల్గొన్నారు.


# మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

### అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం మే 30 నవభూమి** :దేవుని గడప కడపలో తెలుగుదేశం పార్టీ మహానాడుకు తరలివచ్చి కనీవినీ ఎరుగని విధంగా విజయవంతం చేసిన పసుపు సైనికులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. దార్శనిక నేత నారా చంద్రబాబు నాయుడుపై నమ్మకం, భావితరపు నాయకుడు నారా లోకేష్ పై ఉన్న విశ్వాసం ప్రతి ఒక్కరిలో స్పష్టంగా కనిపించిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి నిజమైన బలంగా నిలిచి మహానాడు ను విజయవంతం చేసిన అనంతపురం నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మహానాడు మహా సంబరాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా, కార్యకర్తలకు అసౌకర్యం కలుగకుండా నిర్వహించిన పార్టీ యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ప్లారోసిన్ రోగులను సందర్శించిన జిల్లా క్లోరోసిన్ కన్సల్టెంట్ వైద్య దివ్య



**మద్రిపాడు (నవభూమి )న్యూస్** :మండలంలోని సన్ను వారి పల్లి, పల్లవోలు,కేతుగుంట గ్రామంలో ఫ్లోరిసిస్ రోగులను జిల్లా ఫ్లోరిసిస్ కన్సల్టెంట్ వైద్య అధికారి దివ్య ఆధ్వర్యంలో రోగులను పరామర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూగతంలో ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడినటువంటి పిల్లలను,మరియు ఫ్లోరోసిస్ వ్యాధిబారిన పడి,నడవడానికి కష్టంగ ఉన్న వారికీ వాకర్స్ స్టిక్స్ గతంలో ఇవ్వటం జరిగింది. వారిని సందర్శించి తీసుకోవడం జరిగింది. అదేవిధంగా మందులను సరఫరా చేయడమైనది ఈ కార్యక్రమంలో మద్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఈ గోపీనాథ్ గారు, సూపర్వైజర్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు జీవనోపాదులకు రుణాలు




**బాపట్ల-నవభూమి :** మహిళలకు జీవనోపాదులకు పారదర్శకముగా కోరినంత రుణాలు అందుబాటులో వుంటాయని డి.ఆర్.డి.ఏ పి.డి కె. శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం స్థానిక మండలసమాఖ్య కార్యాలయం నందు మండలసమాఖ్య అధ్యక్షురాలు సి.హెచ్ ధనలక్ష్మి అధ్యక్షతన మండలసమాఖ్య సమావేశము నిర్వహించటము జరిగినది ఈ కార్యక్రమం లో పాల్గొని పి.డి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా పేదరిక నిర్మూలనే ప్రదానలక్ష్యముగా సెర్ప్ ఏర్పాటుచేయటము జరిగినదని ప్రతికుటుంభానికి మహిళలద్వారా వినూత్నపద్ధతిలో సంవత్సరీక సూక్ష్మ ఋణప్రణాళిక తయారుచేసి వ్యాపార ,పారిశ్రామిక ,వ్యవసాయ ,సేవా రంగాలతోపాటు ,కుటుంభ అవసరాలకు కూడా అవసారాన్నిబట్టి కోరినంత రుణము బ్యాంకు ,శ్రీనిధి , ఉన్నతి ,సి.ఐ.ఎఫ్ ,లద్వారానే కాక ఇతర ప్రభుత్వ శాఖ లనుండి సబ్సిడీ రుణాలు కూడా అనుసంధానము చేయటము జరుగుతుందని మహిళలు తీసుకున్న రుణాలు సకాలములో చెల్లించి సిబిల్ సక్రమము గావుంటే గ్రూప్ రుణముతోపాటు ఉమన్ లెడ్ ఎంటర్ ప్రిసెస్ కింద కొరినంత రుణాలు ఇవ్వటానికి బ్యాంకర్ లు అనుకూలముగా వున్నారని వివరించారు అలాగే ప్రతిమహిళా తన ఇంటిపై సోలార్3 కె అనగా 300 యూనిట్స్ 2.10 లక్షల రుణముతో నిర్మించుకుంటే 78 వేలు రూపాయలు 15 రోజులలో ప్రభుత్వము చెల్లిస్తుందని మిగిలిన 1.32 లక్ష లు 5 సంవత్స రాలలో చెల్లించవచ్చునని మనము వినియోగము పోగా మిగిలిన విద్యుత్తు ప్రభుత్వము నకు అమ్ముకొని అదనపు ఆదాయము పొందవ చ్చునని ,అలాగే పాడిపరిశ్రమ అభివృద్ధి కోసం ప్రతి ఇంటికి తప్పనిసరిగా ఒక గేదె వుండాలని అలాగే డైరీ యూనిట్లను కూడా అభివృద్ధిసేసి మహిళాసంఘాలు అధిక ఆదాయము పొందవచ్చునని ,కారు ,ఆటో ,వ్యాపార వ్యాను ,స్కూల్ బస్సులు ,స్టాండప్ ఇండియా ద్వారా పొందే అవకాశము ఉన్నదని ,అలాగే హైవే ప్రక్కన టీ ,బిర్యానీ ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు ఏర్పాటు చేసుకోవాలని పై ఆదాయ కార్యక్రమాలు వినియోగించుకొని ప్రతిమహిళా లక్షాధికారి కావాలని వివరించారు .ఇండియన్ బాంకు డి.జి.ఎమ్ గౌరీశంకర్ అమరావతి వారు మాట్లాడుతూ మహిళలు మా బ్యాంకు కు ప్రదాన కస్టమర్ అని సంఘాలలోని మహిళలకు సాదారణ 20 లక్షలు తోపాటు పారిశ్రామికముగా కోటి రూపాయవరకు , గృహ అవసారాలు కోసము ,వ్యాపార ,వ్యవసాయ నిమిత్తము అరహతా వున్నత రుణము ఇవ్వటాని కి మాబ్యాంకులు సిద్ధముగా వున్నాయని తెలిపారు .ఈ కార్యక్రమానికి ఎమ్.పి.డి.ఓ అద్దూరి శ్రీనివాసరావు డి.ఆర్.డి.ఏ ,డి.పి.ఎమ్ లు ఎల్.హెచ్ .రవీంద్రబాబు ,సుబ్బారావు , ఫైనాన్స్ రవి బ్యాంకు మేనేజర్ లు యు.బి .ఐ మానస ,ఇండియన్ బాంకు రత్నజ్యోతి ,సి.జి.జి.బి అంబరసన్ శ్రీనిధి మేనేజర్ కామేశ్వరి మండలసమాఖ్య ప్రతినిదులు నసీమా ,శివలీలా ,ఏ.పి.ఎమ్ శ్రీనివాసులు రెడ్డి .సి.సి లు పి.డి సి.సి శ్రీధర్ సి .సి లు శివప్రభ ,రాఘవ అకోంటెంట్ లక్ష్మి పాల్గొన్నారు.